

# విచ్చలవిడిగా ఇసుక తరలింపు

## అనుమతుల పేరుతో జోరుగా అక్రమ వ్యాపారం

### టిప్పర్‌కు రూ. 40వేల నుంచి రూ. 50వేల వరకు విక్రయం

### గృహ నిర్మాణదారుల జేబులు గుల్ల చేస్తున్న వైనం..

### అధికార బలంతో రాజ్యమేలుతున్న దళారులు..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 8:

**అచ్చంపేట నియోజకవర్గంలోని** ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలన్నచందంగా అక్రమ వ్యాపారస్తులు జోరుగా అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారుల అనుమతుల పేర్లతో విచ్చలవిడిగా ఇసుకను ప్రధాన వాగుల నుండి కొల్లగొడుతూ అధిక ధరలకు గృహ నిర్మాణదారులకు అమ్ముతూ కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. అనుమతులు ఉన్నచోటకి వెళ్లకుండా తమ ఇష్టానుసారంగా గృహ నిర్మాణదారులకు ఒక్కో టిప్పర్ రూ. 40వేల నుండి 50వేల వరకు అమ్ముతూ గృహ నిర్మాణదారుల జేబులు గుల్ల చేస్తున్న వైనం. ఇదంతా అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఏదేచ్ఛంగా అక్రమ వ్యాపారస్తులు ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గం లోని మోల్గార గ్రామం ప్రధాన దిండి చింతపల్లి కాలువ నుండి జెసిపి, హిటాచిల యంత్రాలతో టిప్పర్లు నింపుతూ తమ ఇష్టానుసారంగా ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారని మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 09, ఏప్రిల్ 2024 పేజీలు: 04



# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

- పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 08:

పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ముఖ్య నాయకులతో సోమవారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మిగతా 2లో..

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తప్పవు..
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



వివరాలు 02లో..

# పీఠమెవరిదో?

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బరిలో మల్లు రవి, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, పీ.భరత్ కుమార్..

- గతంలో కంటే ఈ దఫా గట్టి పోటీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య హెూరాహెూరీ పోరు..
- పట్టం స్థానికులకా.. స్థానికేతరులకా...!
- అందరి చూపు నాగర్కర్నూల్ పార్లమెంట్ పీఠం పైనే..
- అభ్యర్థుల గెలుపుపై ఎవరి ధీమా వారిదే..
- ఎంపీ అభ్యర్థులు విస్తృతంగా నియోజకవర్గాలలో సభలు, సమావేశాలు..



2 లో..

# విచ్చలవిడిగా ఇసుక తరలింపు



(మొదటిపేజీ తరువాయి..)

క్షేత్రస్థాయిలో పలు విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం టీఎస్ 12 యు సి 3821 గల టిప్పర్‌కు వంగూరు ఎమ్మార్వో పదర మండల కేంద్రానికి పర్మిట్ కాగితాలు ఇవ్వడం జరిగింది. పేరుకు పర్మిట్ కాగితాలను పెట్టుకొని తమ ఇష్టానుసారంగా ఇసుక వ్యాపార దళారులు అచ్చంపేట పట్టణంలోని ఓ గృహ నిర్మాణం చేపడుతున్న వారి దగ్గర ప్రజలకు వెళ్లే టిప్పర్ అచ్చంపేట పట్టణంలో 50 వేల రూపాయలకు పైగా అమ్మడం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా రోజు పదుల సంఖ్యలో టిప్పర్ల తో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు వెళుతూ వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారు. ఇందులో అధికార పార్టీకి సంబంధించిన బడ కాంట్రాక్టర్ ఉండడం జరుగుతుందని ఆయా మండలాల ప్రజలు, గృహ నిర్మాణదారులు ఆరోపిస్తున్నారు. రోజు కూలి చేసుకునే ట్రాక్టర్ యజమానుల కడుపు కొట్టి వాటిని పూర్తిగా నియంత్రించి, ఇసుక వ్యాపారం ఒక్క టిప్పర్లకు మాత్రమే ఇవ్వడం పై క్షేత్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.

### సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపమే..

పేదోడిని బ్రతకనివ్వకుండా బడా కాంట్రాక్టర్లకు ఇసుక వ్యాపారం అప్పజెప్పడంతో వారు ఇష్టానుసారంగా పెద్ద జెసిపి హిటాచి యంత్రాలతో ప్రధాన కాలువల లో పెట్టి టిప్పర్లతో నియోజకవర్గ మొత్తం ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే అధికారులు మాకు పూర్తిస్థాయిలో పర్మిట్ ఇచ్చారని కల్లబొల్లి మాటలు చెబుతూ... ఇచ్చిన పర్మిట్ ప్రకారం పోయకుండా ఎక్కువ స్థాయిలో ఇసుకను టిప్పర్ల లో తరలిస్తూ వేలకు వేలు డబ్బులు సంపాదిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపం ఉండడం వల్లనే ఇసుక వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా తయారైందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్ ఇసుక అక్రమ వ్యాపారస్తులపై కొరడా ఉలిపిస్తే గృహ నిర్మాణదారులకు న్యాయం జరుగుతుందని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

# పీఠమెవరిదో?

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 8: (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతల మధ్య గట్టి పోటి ఉండడం వలన ఎంపీ అభ్యర్థులు పలు నియోజకవర్గాల్లో విస్తృతంగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, వనపర్తి, గద్వాల, అలంపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిజెపి పోతుగంటి భరత్ ప్రసాద్ ల మధ్య ప్రముఖ పోటి నెలకొంది. ఎంపీ అభ్యర్థులు ప్రతి నియోజకవర్గంలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలతో విస్తృత సమీక్ష స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తూ పార్టీ గెలుపు కోసం ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ క్యాడర్ను ముమ్మరంగా పనిచేసేలా ప్రణాళికలు చేస్తున్నారు.

### నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థులు వీరే...

నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంటు అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ మల్లు రవి రెండు పర్యాయాలుగా ఎంపీ, రాజ్యసభ సభ్యుడిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కొనసాగారు. బీఆర్ఎస్ పార్టీ నుండి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, తెలంగాణ రాష్ట్ర గురుకులాల సెక్రటరీగా ఉంటూ విద్యార్థులు ఉన్నత పదవులు చదివేల కృషి చేశారు. తదనంతరం మొన్నా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బి.ఎస్.పి పార్టీ నుండి అధ్యక్షునిగా కొనసాగి సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొనసాగాడు. తదుపరి ఇటీవల మాజీ సీఎం కెసిఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. బిజెపి అభ్యర్థిగా పోతుగంటి ఉన్నాడు. ఆయన కల్వకుర్తి జడ్పిటిసిగా ప్రస్తుతం కొనసాగుతూన్నాడు. ఆయన తండ్రి పోతుగంటి రాములు అచ్చంపేట ఎమ్మెల్యేగా మూడు సార్లు ఎమ్మెల్యే, ప్రస్తుతం నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎంపీగా ఉన్నాడు. ఎంపీ రాములు కొద్ది రోజులుగా బిఆర్ఎస్ పార్టీకి అంటి ముట్టనట్టుగా ఉంటూ..బిజెపి పార్టీలో తన కుమారుడి భరత్ ప్రసాద్ పార్టీలో చేరిన వెంటనే తనకు ఉన్న పలుకుబడితో తనయుడికి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించుకుని ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ ముగ్గురులో గతంలో కంటే ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలు రసవత్తరంగా కొనసాగే విధంగా ఉంటుందని ఆయా నియోజకవర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

### గెలుపు ఓటమిలపై ఎవరి ధీమా వారిదే..

కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య గట్టి పోటీ ఉండడంతో గెలుపు ఓటమిలపై పాయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ఎవరు ధీమా వారిదే అన్న విధంగా అంచనాలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం పార్టీల అభ్యర్థులు నియోజకవర్గాల వారీగా వెళ్తూ సంబంధిత నేతలను, కార్యకర్తలను కలుపుకుంటూ మంతనాలు కొనసాగిస్తున్నారు. గ్రామస్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలు గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సలహాలు సూచనలు అందిస్తున్నారు. పక్క ఊహాత్మక ప్రణాళికతో ఇరు పార్టీల నేతలు ముందుకు వెళ్తూ ప్రజలకు దగ్గరవుతూ ఒక్క సారి అవకాశం కల్పించి మా పార్టీకి ఓటేసి గెలిపించాలని అభ్యర్థులు అభ్యర్థిస్తున్నారు.

### అధికార పార్టీపై ప్రజలు చిర్రుబుర్రు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలకు పైబడి కావస్తున్న ఇచ్చిన మాటలు నెరవేరకుండా మాయమాటలు చెప్పినందుకు ఇప్పటికే గ్రామ స్థాయిలో అధికార పార్టీపై చిర్రు.. బోర్రు... మని ప్రజా ఓటర్లు విసుక చెందుతున్నారు. మరి కొంతమంది బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని విసుగు చెందిన ప్రజలు ఈసారి కొత్త పార్టీ వైపు వెళ్లడానికి ముందుకెళ్తే బాగుంటుంది ఓటరు మహాసేయులు చర్చించుకుంటున్నారు. ఇక బిజెపి పార్టీకి ఓటేస్తే భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా ఉంటాయో అన్న కోణంలో ప్రజల్లో చర్చ హాట్ హాట్ గా కొనసాగుతుంది. ఏదేమైనప్పటికీ నాగర్ కర్నూలు జిల్లా పార్లమెంటు ఎన్నికలు హాట్ హాట్గా రసవత్తరంగా కొనసాగే అవకాశం ఉందని మేధావులు, ప్రజలు, విద్యావంతులు చర్చించుకుంటున్నారు. తిరుపార్టీల పార్లమెంట్ అభ్యర్థులు గెలుపు కోసం తీవ్రస్థాయిలో ప్రచారం కొనసాగిస్తూ ఓటరు ప్రజలకు దగ్గర ముందుకు వెళ్తున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సీటు ఎవరు తగ్గించుకుందురో మరో నెల వేచి చూడవలసిందే.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ.. మీతో కలిసి నడుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఝాన్సీ రెడ్డి కుటుంబంతో 15 సంవత్సరాల అనుబంధం మాది అని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం చరిత్రలో ప్రభంజనం సృష్టించి అందరి చూపు పాలకుర్తి నియోజకవర్గంపై ఉండేలా చేసిన ఘనత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జి ఝాన్సీ రెడ్డి దక్కిందని అన్నారు. అంతేకాకుండా గడీల పాలన నుండి ప్రజా పాలనకు బాటలు వేసి నిరంకుశ పాలన నుండి మీ అందరికీ విముక్తిని కల్పించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని మీ అందరి కోసం పనిచేయడానికే పార్టీలో చేరామని కడియం కావ్య ను పార్లమెంటు ఎన్నికల బరిలో నిలిపామని మీ అందరి సహకారంతో మరోసారి ప్రభంజనం సృష్టించేలా ఆశీర్వదించి కడియం కావ్యను గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకులతో కలిసి కడియం శ్రీహరిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ.. డోర్లు తెరుస్తాం, పాలకుర్తిలో టిఆర్ఎస్ ను కాళీ చేస్తాం అనే నినాదంతో గ్రామాల లోకి వెళ్తామని ఎంతమంది టచ్‌లో ఉన్నారో తెలుసుకొని చేర్చుకునే టైము వచ్చిందని అన్నారు. అంతేకా కుండా గ్రామ గ్రామాన కాంగ్రెస్ కండువాలు కప్పే పండుగను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. పాత వాళ్ళు ఎవరు అనవసరంగా ఆందోళనకు గురికా వద్దని మీరు పడిన కష్టం మాకు తెలుసునని మీ వెంట మేముంటామని కార్యకర్తలకు భరోసాని ఇచ్చారు. నిరాధార విమర్శలను, అవాస్తవ ఆరోపణలను ఎక్కడి కక్కడ తిప్పికొట్టేలా సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలని సోషల్ మీడియా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ నర్కుటి గజానంద్, ములుకుంట్ల నర్సయ్య, కొడకండ్ల మండల ఇంచార్జ్ గంజి ప్రసాదరెడ్డి, విజయ పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఏప్రిల్ 08:**

పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించాలని అవకతవకలకు పాల్పడితే అధికారులపై చర్యలు తప్పవని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో నిర్మాణంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్ పనులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ ట్యాంక్ నిర్మాణం కోసం రూ.3 కోట్ల 50 లక్షలు మంజూరు అయిందని, కాంట్రాక్టర్ ఇరిగేషన్ లో ఫిలర్లు కట్టి పనులు పూర్తి చేయకుండా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యత లేకుండా చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనుల్లో అవకతవకలు చేసిన వారిపై చర్యలు తీసుకొని ఆ పనులు రద్దుచేసి కొత్త టెండర్లు వేసి పనులు మొదలు పెట్టాలని అధికారులను సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ టీపీసీసీ సభ్యుడు కాంగ్రెస్ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము, కర్నే నాగజ్యోతి, కొలుపుల శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు విజయ పాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,ప్రసాద్ రెడ్డి, బిక్షం గౌడ్, జలకం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,శ్రావణ్ కుమార్, ధరావత్ సోమన్న,దొంగరి శంకర్, అనిల్, నల్లపురాజు, ముద్దసాని సురేష్, మనోహర్, కిషన్ యాదవ్, అనిల్, వరప్రసాద్, వెంకన్న యాదవ్, రాజేష్, వినోద్ కుమార్,మహేష్ యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరుగు జానేష్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 08:** బోనకల్లు ప్రజలకు రాష్ట్ర ప్రజలకు మరియు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి క్రోధినామ సంవత్సరాది సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల నాయకులు ఇరుగు జానేష్ శు భాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు,నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు.'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ క్రోధినామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని,పంటలు బాగా పండాలని,రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు డా.కోట రాంబాబు

**ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు లో పాల్గొన్న డా.కోట రాంబాబు**









**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 08:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మధిర లోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న మస్జిద్ నందు జరుగుతున్న ముస్లిం ప్రార్థనలో ప్రముఖ వైద్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెల రోజులు పాటు ఉపవాస దీక్షలకు ఉపక్రమించి నియమ నిష్ఠలతో ఉంటున్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ శు భాకాంక్షలు. ఆ అల్లా ఆశీస్సులు అందరి పైన ఉండి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ప్యారడైజ్ రెస్టారెంట్ వారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి విందు చేశారు.

# దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: జంపన ప్రతాప్

**ముత్యాలమ్మ దేవాలయంలో మహా అన్నదానం: ముప్పిడి మధుకర్**



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంప్న ప్రతాప్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ వార్డులలో అమావాస్యలు పురస్కరించుకొని అన్నదన కార్యక్రమాలను నిర్వహించారు. న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లో శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరి అదే విధంగా పెద్దతోకట్టలో ముత్యాలమ్మ ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ నేత ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. జంపన్న ప్రతాప్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, అన్నదాన కార్యక్రమాలకు దాతలు సహకరించాలని కోరారు. అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, రామారావు, అజిత్ కళ్యాణ్, కొంపెల్లి శ్రీకాంత్, మారుతీ గౌడ్, పెద్దతోకట్ట ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ యువ నేత టింక్ గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



# చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయండి - ఉపేందర్ సాహూ

**మధిర నియోజకవర్గ అధ్యక్షులు దారెల్లి రమేష్ ఆధ్వర్యంలో**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 08:** బహుజన్ సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం చింతకాని మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి మధిర నియోజకవర్గ అధ్యక్షులు దారేల్లి రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఉపేంద్ర సాహూ,జిల్లా ఇంచార్జ్ అయితగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నది. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సభ ఈనెల 21 వ తారీఖున హైదరాబాద్ నందు జరగనున్నది, అట్టి సభకు మధిర నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, మధిర అసెంబ్లీ ఇంచార్జ్ %డ%జిల్లా కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా ఈసీ మెంబర్ పి.రాజశేఖర్, చింతకాని మండల అధ్యక్షులు ఉసికల నవీన్, ముదిగొండ మండల అధ్యక్షులు నెమలి శ్రీకాంత్, అసెంబ్లీ నాయకులు కుమార్, ప్రభాకర్,సి హెచ్ సైదులు,వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధురాలిని బంధువుల వద్దకు చేర్చిన ఆర్కే ఫౌండేషన్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 08:** కొన్ని రోజుల క్రితం అంబేద్కర్ సెంటర్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వృద్ధురాలిని స్థానికుల సమాచారం మేరకు మధిర టౌన్ ఎస్సై సంధ్య మరియు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ లు తగు వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించగా. అదే క్రమంలో సోషల్ మీడియాలో గుర్తు తెలియని వృద్ధురాలి వార్త విన్న బంధువులు పెద్దాపురం గ్రామానికి చెందిన మొగలాబీగా గుర్తించి ఆర్కే ఫౌండేషన్ వారిని మరియు మధిర టౌన్ పోలీసు వారిని సంప్రదించి వారి కుమార్తె అల్లుడు నాగూర్ బి కాశీం షరీఫ్ లు వృద్ధురాలు మొగలాబి నీ వారి స్వగ్రామం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అత్యంత దినస్థితిలో రోడ్డుపై ప్రాణాపాయ స్థితిలో ఉండగా కాపాడిన ఆర్కే ఫౌండేషన్ వారికి మధిర టౌన్ ఎస్సై సంధ్య కి బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.





# గత 11 సంవత్సరాల నుండి ప్రతి అమావాస్యకు శ్రీ కట్టా మైసమ్మ ఆలయంలో అన్నదానాలు అభినందనీయం





## ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలి: శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** అన్ని దానాలకెల్లా అన్నదానం గొప్పదని, కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ తెలిపారు. నియోజకవర్గంలోని బోయిన్ పల్లి చిన్నతోకట లో శ్రీ కట్ట మైసమ్మ ఆలయం నిర్వాహకులు జాజుల క్రాంతి, జాజుల సాయి ల ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి అరుణ్ యాదవు లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... శ్రీ కట్ట మైసమ్మ ఆలయం నిర్వాహకులు జాజుల క్రాంతి, సాయి ల ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాలు నుండి ప్రతి అమావాస్యకు అన్నదానం చేస్తూ, ఎంతో మందికి ఒక పూట భోజనం పెడుతున్నందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు





కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేపల వెంకటేశ్వర్లు ను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

**ఫోకస్ న్యూస్ కంటోన్మెంట్:** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ తెలిపారు. సోమవారం నుండి శ్రీ గణేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం మాజీ చైర్మన్ రేపల్ల వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాలకు అకర్షితులై కాంగ్రెస్ పార్టీల్లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అని అన్నారు. రేపల్లె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజా సేవకుడు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, శ్రీ గణేష్ ను భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బద్దం బలవంత్ రెడ్డి, సంజీవరావు, రంగ రవీందర్ గుప్తా, శాంసన్, అమిత్, విష్ణు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## లింగాల అభ్యుదయ్ పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగుల కేంద్రాలలో అన్నదాన కార్యక్రమం







బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదరణ ఫౌండేషన్,మదర్ తెరిస్సా మానసిక వికలాంగుల కేంద్రాలలో అన్నదాన కార్యక్రమం

**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 08:** జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కుమారుడు లింగాల అభ్యుదయ్ పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఆదరణ ఫౌండేషన్ లో,మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నియోజక వర్గ కన్వీనర్ కోన నరేందర్ రెడ్డి,పట్టణ యువజన విభాగం నాయకులు ముత్తవరపు ప్యారి,మధిర మండల యువజన నాయకులు అబ్బూరి రామన్,విద్యార్థి విభాగం నాయకులు వాల్మీకి పవన్, దిల్,టినేష్,22 వర్డ్ ఇంఛార్జి వేల్పుల శివ, కిట్టు,జీవన్,సోషల్ మీడియ ఇంఛార్జి హనుమంతరావు,భరత్ తదితర యువజన విభాగం నాయకులు హాజరైనారు.

# ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి ఓటు హక్కును వినియోగించుకోవాలి

## తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** యువతతో పాటు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టి.ఎస్.ఎస్.ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల లక్ష్మీవాస్ అన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ... యువతి యువకులు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సుపరి పాలన అందించేవారిని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటాం అంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఇలాంటి చోట ప్రజాస్వామ్య విలువల్ని ఎక్కువ మంది గుర్తించడం లేదు ఎన్నికల రాగానే పదవుల కోసం నాయకులు ఎంత డబ్బు వెచ్చించందుకైనా వెనకాడడం లేదు ప్రలోభాలకు ఓటర్లు ప్రభవితమవుతున్నారు ఫలితంగా అర్హులైన వారు ఎన్నుకోవడం లేదు ప్రతి ఒక్కరు తమ ధర్మాన్ని గుర్తించేలా విద్యావంతులైన వారు చైతన్యం తేవాలని ఈ దిశగా విద్యార్థినేతగా నా వంతు ప్రయత్నం చేస్తానని, టిఎస్.ఎస్.ఓ విద్యార్థి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్, క్రాంతి కుమార్ నాయక్, రవీందర్ నాయక్, దేవదాస్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్రోధి నామ సంవత్సరములలో అన్ని రంగాలలో శుభాలు కలగాలి

## ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** శ్రీ క్రోధ నామ సంవత్సరములో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ మీరు అనుకున్న పనులలో అన్ని శుభాలు జరగాలని ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు షడ్రాచుల ఉగాదితో ప్రారంభమయ్యే సంవత్సరములో ఇంటింటా ఆయురారోగ్యాలు సిరిసంపదలు ఆనందాలు వెల్లివిరియాలని ఆశించారు తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండాలని రైతులకు అంత మంచి జరగాలని ఆకాంక్షించారు